ధర్మారం: పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

ఓదెల : రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ముత్తారం: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ శ్రేణుల ముందస్తు అరెస్టులు

జూలపల్లి: పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

మంథని: పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ : పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని/ఫర్టిలైజర్‌సిటీ/జ్యోతినగర్/ యైటింక్లయిన్ కాలనీ/అంతర్గాం, సెప్టెంబర్ 13: చలో హైదరాబాద్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తుగా అరెస్టు చేశారు. ఉదయమే నాయకుల ఇండ్లకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకుల అక్రమ అరెస్ట్‌లను ప్రజలు, ప్రజా స్వామిక నాయకులు ఖండించాలని టీబీజీకేఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆందోళనకు వెళ్తున్న టీబీజీకేఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి ఒకటో ఠాణాకు తరలించారు.అరెస్టయిన వారిలో కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, నాయకులు అడ్డాల గట్టయ్య, పర్లపెల్లి రవి, జెవి రాజు, రాకం వేణు, దొమ్మేటి వాసు, కొర్రి, ఓదెలు, పాలడుగుల కనకరాజు, బుర్రి వెంకన్న, కోడి రామకృష్ణ, కర్రావుల రామరాజు, చింటూ, వడ్లకొండ మహేందర్, నీలారపు రవి ఉన్నారు. రామగుండంకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, కార్పొరేటర్ మూదం శ్రీనివాస్, నాయకులు శివరాత్రి గంగాధర్, ఎండీ అత్తౌరొద్దీన్, ఆశాది వేణుగోపాల్ ఉన్నారు. గోదావరిఖని టూటౌన్ పరిధిలో అరెస్టయిన వారిలో కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు మేడి సదానందం, నాయకులు కోంద్ర స్టాలిన్ గౌడ్, పులి రాకేశ్, గూడెల్లి రాంచందర్, బేతి చంద్ర, కుమార్, దాసరి బాలరాజు, కుమార్‌యాదవ్ ఉన్నారు. అంతర్గాం మండలం లో మాజీ సర్పంచ్‌లు ధరణి రాజేష్, బండారి ప్రవీణ్, తుంగపిండి సతీష్, కొలిపాక మధుకర్ రెడ్డి, కొల్లూరి సతీశ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టులు అప్రజాస్వామికం

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్13: బీఆర్ఎస్ పిలుపు మేరకు హైదరాబాద్‌కు వెళ్తున్న నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. అరెస్టయిన వారిలో కౌన్సిలర్లు ఈరబోయిన శ్రీనివాస్, పస్తం హనుమంత్, లైశెట్టి భిక్షపతి, పూదరి చంద్రశేఖర్, నాంసాని సరేశ్‌బాబు, నాయకులు సయ్యద్ మెబిన్, పెంచాల శ్రీధర్, పెద్ది వెంకటేశ్, వునుకొండ శ్రీధర్ ఉన్నారు.

ఓదెల, సెప్టెంబర్ 13: బీఆర్ఎస్ నాయకులను పొత్కపల్లి పోలీస్‌లు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీ గంట రాములు, నాయకులు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, ఆరెల్లి మొండయ్యగౌడ్, కనికిరెడ్డి సతీశ్, రౌతు జలపతి, జోంగోని వెంకటేశ్‌గౌడ్, తీర్తాల కుమార స్వామి, చింతం మొగిలి, మద్దెల శ్రీనివాస్, గడ్డం శ్యామ్, రంగు రంజిత్, బోగె సదానందం, పరశు రాములు తదితరులు ఉన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఓదెలలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలోజు రమేశ్, బుద్ధె కుమార్, రాచర్ల కుమార్, మార్క రమేశ్, నాగపురి పైడి, సూత్రాల శ్రావణ్, రవి, బక్కయ్య, నిఖిల్, నాగరాజు పాల్గొన్నారు.

జూలపల్లి, సెప్టెంబర్ 13 : జూలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అంకూస్, పొలగాని సతీశ్, మేర శ్రీనివాస్, బండి రాజయ్య, తేలుకుంటకు చెందిన నల్లాల స్వామి, పెద్దాపూర్‌కు చెందిన మద్దెల నరేశ్, కల్లెపెల్లి నర్సయ్యను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

ధర్మారం,సెప్టెంబర్13: ధర్మారంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, పార్టీ సోషల్ మీడియా వారియర్ సల్వాజీ మాధవరావు, పార్టీ నాయకుడు ఆవుల వేణులను వారి ఇండ్లలో శుక్రవారం ఉదయం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ నాయకుల అరెస్టులను నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులు రాస్తారోకో చేశారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుర్రం మోహన్ రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, నాయకులు మిట్ట తిరుపతి, ఎగ్గెల స్వామి,సల్వాజీ మాధవరావు,దేవి నళినీకాంత్,దేవి వంశీకృష్ణ, దేవి రాజేందర్, మిట్ట భరత్,ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, కొత్త మోహన్, అజ్మీరా మల్లేశం, అజ్మీరా తిరుపతి, గంధం తిరుపతి,గుర్రం తిరుపతి,బానోతు శ్రీనివాస్ నాయక్, ఎండీ అజాం,ఆవుల శ్రీలత, గుజ్జేటి కనకలక్ష్మి, కాంపెల్లి అపర్ణ, మోకెనపల్లి రాజమ్మ, మార్క సంధ్య పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్13: బీఆర్ఎస్ నాయకులను బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం సరికాదని మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ అన్నారు. అరెస్టయిన వారిలో నిదానపురం దేవయ్య, నూనేటి కుమార్, కూకట్ల నవీన్, మాదాసి రాంచంద్రం, ఒడ్నాల శ్రీనివాస్, గూడెపు కిరణ్, సారంగపాణి, ధర్మల రవి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నిర్బంధం

మంథని, సెప్టెంబర్ 13: మంథనికి చెందిన బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్టయిన అయిన వారిలో బీఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి కుమార్, గర్రెపల్లి సత్యనారాయణ, కాయితి సమ్మయ్య, ఆసిఫ్ ఉన్నారు.

రామగిరి, సెప్టెంబర్ 13: రామగిరి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ, శంకెసి రవీందర్, కాపురబోయిన భాస్కర్, పుల్లెల కిరణ్, దామెర శ్రీనివాస్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కమాన్‌పూర్, సెప్టెంబర్ 13: బీఆర్ఎస్ నాయకులు తాటికొండ శంకర్, కొండ వెంకటేశ్, ఆకుల గట్టయ్య, మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, నీలం శ్రీనివాస్, బొమ్మగాని అనిల్ గౌడ్, పోలుదాసరి వినోద్, అనవేన దేవేందర్, కోసాని అనిల్‌తో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ముత్తారం, సెప్టెంబర్ 13: ముత్తారం మండలంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతు పెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, మాజీ సర్పంచ్ నూనె కుమార్, మాజీ ఎంపీటీసీ రామగళ్ల పోశాని మధుకర్, నాయకులు అలువోజు రవీందర్, చల్ల సమ్మయ్య, తాత బాలు తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.

కాంగ్రెస్ నిరంకుశ పాలన

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనను కొనసాగిస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడ పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. ముత్తారంలో ఆయన మాట్లాడారు. చలో హైదరాబాద్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం సరికాదన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, మాజీ సర్పంచ్ ఇల్లెందుల అశోక్, దుబాసి శ్రీనివాస్, మద్దెల దివాకర్, నాంసాని సమ్మయ్య, పాపారావు, వెంకట్ రెడ్డి, రవీందర్, రమేశ్, చల్ల సమ్మయ్య, మధుకర్ పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే పది నెలల్లో రూపాయి తేలేదు?'

పెద్దపల్లి, సెప్టెంబర్13: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన పది నెలల నుంచి పెద్దపల్లి పట్టణాభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే రూపాయి తేలేదని బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు ఉప్పు రాజ్ కుమార్, సయ్యద్ మొబినోద్దీన్, పెంచాల శ్రీధర్, బెక్కం ప్రశాంత్ ఆరోపించారు. స్థానిక ఎంబీ గార్డెన్‌లో శుక్రవారం వారు మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చొరవతో, అప్పటి మంత్రి కేటీఆర్ పెద్దపల్లి పట్టణాభివృద్ధికి రూ. 25 కోట్లు మంజూరు చేసి, శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఎలక్షన్ కోడ్ కారణంగా పనులు ప్రారంభం కాలేదన్నారు. అవే పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మరోసారి శంకుస్థాపన చేయించడం సిగ్గుచేటన్నారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవన నిర్మాణానికి కేటాయించిన రూ. 5 కోట్లను మౌలిక వసతుల పనులకు మళ్లించటం దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి సరికాదు..

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఖండించారు. సమావేశంలో కౌన్సిలర్లు ఈరబోయిన శ్రీనివాస్, పూదరి చంద్రశేఖర్, నాంసాని సరేశ్ బాబు, రెవెల్లి స్వామి, కో-ఆప్షన్ సభ్యులు ఫహీం, చంద్రమౌళి, నాయకులు వైద శ్రీనివాస్, ఖదీర్ ఖాన్, వునుకొండ సునీల్, వడ్డేపల్లి తిరుపతి, వెన్నం రవీందర్, నెత్తిట్ల సతీశ్ యాదవ్, గొట్టెముక్కుల శ్రీనివాస్, సంటి శ్రీనివాస, ఖాదర్, మాదారపు వేణుగోపాల్ రావు, కమటం శ్రీధర్ పాల్గొన్నారు.

ఏచూరి మృతి తోరని లోటు

గోదావరిఖని, సెప్టెంబర్ 13: కార్మిక నేత సీతారాం ఏచూరి మరణం కార్మిక వర్గానికి తీరని లోటని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, ఉపాధ్యక్షుడు మెండె శ్రీనివాస్ అన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సంతాప సభలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ యూనియన్ నాయకులు ఆసరి మహేశ్, ఎస్‌కే గౌస్, శంకరన్న, తిప్పారపు రాజు, ఈద వెంకటేశ్వర్లు, ఈదుల సాగర్, మల్లేష్, ఆటో యాజమానులు, డ్రైవర్లు ఉన్నారు.

డాక్టర్‌కు సన్మానం

గోదావరిఖని, సెప్టెంబర్ 13: గోదావరిఖని సింగరేణి ఏరియా దవాఖాన అసిస్టెంట్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా ఉద్యోగోన్నతి పొందిన డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్‌ను రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 13: రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టుకు సుల్తానాబాద్ అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను శుక్రవారం పాఠశాల ఆవరణలో అభినందించారు. ఎంపికైన వారిలో పి.అభిషేక్, సన్విత్ కుమార్, కే సుయాష్, జీ రిత్విక్, ఎస్ ప్రణయ్‌కుమార్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో నిర్వాహకులు

పాలకుర్తి, సెప్టెంబర్13: జీడీనగర్‌లోని యూనివర్సల్ ఐబీటీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఎండీ ఇస్మాయిల్ పేర్కొన్నారు. ఎంపికైన వారిలో కే రాంచరణ్, ఏ సిద్దార్థ ఉన్నారని పేర్కొన్నారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు అజ్జల్, ఉపాధ్యాయులు అభినందించారు.

గణేశ్ నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

పెద్దపల్లి, సెప్టెంబర్13: పెద్దపల్లి ఎల్లమ్మ చెరువులో గణేశ్ నిమజ్జనం చేసే పాయింట్ వద్ద ఏర్పాట్లను అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ, నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఇక్కడ తహసీల్దార్ రాజ్‌కుమార్, కమిషనర్ వెంకటేశ్, మేనేజర్ కే శివప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

16న గణేశ్ నిమజ్జనం ఖరారు

కోల్‌సిటీ, సెప్టెంబర్ 13ః రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఈనెల 16న వినాయక నిమజ్జనం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కుర్మ సతీశ్, వీహెచ్‌పీ బాధ్యులు అయోధ్య రవీందర్, ముష్కె సంపత్ యాదవ్, కోదండ రామాలయం ఆలయ ప్రధాన పూజారి గోవర్ధన గిరి మధుసూదన చారి తెలిపారు. ఆదివారం స్థానిక కోదండ రామాలయం ఆవరణలో నగరంలోని వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఉంటుందన్నారు. మండపాల నిర్వాహకులకు లడ్డు, ప్రసాదాల వితరణ ఉంటుందని తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. పారిశ్రామిక ప్రాంతంలో ఈ ఏడాది దాదాపు 600 వరకు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారని తెలిపారు. 16న గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ప్రత్యేక వేదిక నుంచి సీరియల్ నంబర్ల ప్రకారంగా నిమజ్జనానికి తరలించనున్నట్లు తెలిపారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసేందుకు మండపాల నిర్వాహకులు సహకరించాలని కోరారు.

పని చేయని 'మీ సేవ' కేంద్రాలు

జూలపల్లి, సెప్టెంబర్ 13 : జూలపల్లి, కాచాపూర్, పెద్దాపూర్, తేలుకుంట గ్రామాల్లో నాలుగు రోజులుగా 'మీ సేవ' కేంద్రాలు పని చేయడం లేదు. సాంకేతిక సమస్య తలెత్తడంతో లావాదేవీలు కొనసాగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా 36 ప్రభుత్వ శాఖల్లో 350 రకాల సేవలు అందిస్తున్నారు. మీ సేవా కేంద్రాల్లో సర్వర్ పని చేయకపోవడం శాపంగా మారుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే సమస్య ఉన్నదని, సర్వర్ అప్‌డేట్ కారణంగా సేవలకు అంతరాయం ఏర్పడుతుందని మీ సేవ కేంద్రం నిర్వాహకుడు గుంటి రవి తెలిపారు.

విద్యుత్ మోటర్ వైర్ల దొంగతనం

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్13: పెద్దరాత్‌పల్లి శివారు మానేరు పరీవాహక ప్రాంత రైతుల విద్యుత్ మోటర్లలోని కాపర్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి దొంగిలించినట్లు బాధిత రైతులు తెలిపారు. బాధిత రైతులు శుక్రవారం ఉదయం పంట పొలాల వద్దకు వెళ్లి చూడగా 20 మంది రైతులకు సంబంధించి స్టార్టర్ నుంచి విద్యుత్ మోటర్ కు వచ్చే కాపర్‌వైర్ ఎత్తుకెళ్లినట్లు వారు తెలిపారు. సుమారు 70 వేల విలువ ఉంటుందని బాధిత రైతులు సలీం, సదయ్య, రాజయ్య, రవి లు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ

పెద్దపల్లి, సెప్టెంబర్13: జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం తనిఖీ చేశారు. అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలు వేచి చూడకుండా రిజిస్ట్రేషన్లు , మ్యూటేషన్ డాక్యుమెంట్లను త్వరితగతిన సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రామగుండం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ బీ కుమార్, రామగుండం సబ్ రిజిస్ట్రార్ తిరుపతి, అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసి మినిస్టర్ ఆఫ్ కో -ఆపరేటివ్ ఇన్‌చార్జి

కలెక్టర్ కోయ శ్రీహర్షను మినిస్టర్ ఆఫ్ కో -ఆపరేటివ్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఇన్‌చార్జి డాక్టర్ ఎస్ఎల్ఎన్ టీ శ్రీనివాస్ శుక్రవారం కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పుల్ల బోయిన భీమయ్య, జిల్లా అధ్యక్షురాలు సుల్వా పద్మ, మల్టీ స్టేట్ కో -ఆపరేటివ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

భద్రతా నియమాలు తప్పక పాటించాలి

రామగిరి, సెప్టెంబర్ 13: సింగరేణిలో విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని సౌత్ సెంట్రల్ జోన్-2 డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) రాజీవ్ ఓం ప్రకాశ్ అన్నారు. ఈమేరకు ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో శుక్రవారం ఆయన పర్యటించారు. జీఎం కార్యాలయంలో ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు అధ్యక్షతన వివిధ గనుల విద్యుత్ విభాగం అధికారులు, సూపర్‌వైజర్లతో భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యుత్ భద్రతకు సంబంధి గనిలో విద్యుత్ ఎర్త్ సిస్టమ్ ఎల్లప్పుడూ ఉపయోగంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ గనుల అధికారులు, సూపర్‌వైజర్లు సందేహాలను నివృత్తి చేశారు. కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, సేఫ్టీ జీఎం గుప్త, ఆర్జీ-3 ఇన్‌ఛార్జి జీఎం రాధాకృష్ణ, ఎస్ఓటు జీఎం రఘుపతి, సత్యనారాయణ, ఇంజనీర్ యాదయ్య, సేఫ్టీ ఆఫీసర్ రాజశేఖర్, అధికారులు నాగేశ్వరరావు, వెంకటరమణ, వివిధ గనుల అధికారులు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ చిట్టీలు అందజేత

గోదావరిఖని, సెప్టెంబర్ 13: ఆర్జీ-1 జీఎం కార్యాలయ ఉద్యోగులకు శుక్రవారం ఆర్జీ-1 జీఎం డీ లలిత్‌కుమార్ 2022-23 సీఎంపీఎఫ్ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ జమ వివరాల చిట్టీలను అందజేశారు. సీఎంపీఎఫ్ చిట్టీల అందజేతకు కృషి చేసిన పర్సనల్ డిపార్టుమెంట్ అధికారులను అభినందించారు. ఇక్కడ ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, రవీందర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

ప్రభావిత కుటుంబాల సంక్షేమానికి పాటుపడాలి

ఓసీపీ 5 ప్రభావిత 33వ డివిజన్ కార్మిక కుటుంబాల సంక్షేమానికి పాటుపడాలని ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ కోరారు. ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.సమీప డివిజన్‌లో ప్రాజెక్టుతో శబ్దకాలుష్యం, దుమ్ము ధూళితో ప్రజలు ఆనారోగ్య భారీన పడుతున్నారని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

పెట్రో ఉత్పత్తులతో మానవాళి మనుగడకు ప్రమాదం

కోల్‌సిటీ, సెప్టెంబర్ 13: బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తుల వినియోగంతో మానవాళి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడ్డారు. గోదావరిఖనిలోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పర్యావరణ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సు నిర్వహించారు. పర్యావరణ వేత్తలు ఉమా మహేశ్వరరావు, కేవీ ప్రతాప్ మాట్లాడారు. బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తుల వాడకం మానవ మనుగడకు ప్రమాదంగా మారాయన్నారు. పర్యావరణ విధ్వంసంతో నష్టపోయేది సామాన్య, మధ్య తరగతి ప్రజలేనని తెలిపారు. గ్రంథాలయం అధ్యక్షుడు, కవి ఏలేశ్వరం వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేముల అశోక్, సత్యనారాయణ, రవి, జేవీ రాజు పాల్గొన్నారు.

గణేశ్ మండపాల్లో పూజలు

ఎలిగేడు, సెప్టెంబర్ 13: సుల్తానపూర్‌లోని పలు గణేశ్ మండపాలను శుక్రవారం మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు దర్శించుకున్నారు. విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు.

ముత్తారం, సెప్టెంబర్ 13: మండలంలోని పలు గణేశ్ మండపాల్లో శుక్రవారం సామూహిక కుంకుమ పూజ లు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనం తరం ఆయా గణేశ్ మండళ్ల ఆధ్వర్యం లో అన్నదానం నిర్వహిం చారు. ఇక్కడ సభ్యులు కుమార్, స్వామి, పెద్దులు, రమేష్, రాజు, రాకేశ్ పాల్గొన్నారు.

వైద్యులపై దాడులు ఆపాలి

- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు పగడాల కాళీప్రసాద్‌రావు

పెద్దపల్లిలో ర్యాలీ తీస్తున్న వైద్యులు

పెద్దపల్లి/ పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్13: రాష్ట్రవ్యాప్తంగా వైద్యులపై జరుగుతున్న దాడులను ఇకనైనా ఆపాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు పగడాల కాళీప్రసాద్‌రావు డిమాండ్ చేశారు. పెద్దపల్లి కలెక్టరేట్ సమీపంలోని ఐఎంఏ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్లు ఉన్నది ప్రాణాలు పోయడానికే తప్పా తీయడానికి కాదన్నారు. పెద్దపల్లి పట్టణంలో దురదృష్టవశాత్తు పాప మృతిచెందడం బాధాకరమన్నారు. అయితే క్షణికావేశంతో వైద్యుడు కొక్కుల రాజేశ్‌పై కత్తులతో దాడి చేయడం అమానూషమన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డాక్టర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. డాక్టర్లపై దాడులు ఆపాలని త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి, సీపీ శ్రీనివాస్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అనంతరం వైద్యులందరూ కలిసి పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి కమాన్ వరకు రాల్యీ తీశారు. తర్వాత దుండగులపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయశ్రీహర్షకు డాక్టర్ కాళీప్రసాద్‌రావు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. డాక్టర్‌పై దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ జిల్లా ఐఎంఏ అధ్యక్షుడు రమాకాంత్, ప్రధాన కార్యదర్శి ప్రణీత్‌కుమార్, కరీంనగర్ అధ్యక్షుడు జాన సురేశ్, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, సిరిసిల్ల గూడురి రవీందర్, రామగుండం అధ్యక్షుడు దామెర అనిల్‌కుమార్, సురేశ్‌కుమార్, వైద్యులు శ్రీదేవి, రమదేవి, ప్రియాంక, విజయ, వాసుదేవరెడ్డి, ధర్మేందర్, ఉదయ్, లక్ష్మణ్‌రావు, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

డాక్టర్‌పై దాడి ఘటనలో నిందితుడి అరెస్టు

పట్టణంలోని సిద్ధార్థ పిల్లల దవాఖాన డాక్టర్ కొక్కుల రాజేశ్‌పై దాడి చేసిన ఘటనలో ఖదీర్‌ను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. చింతలవాడకు చెందిన ఖదీర్ హుస్సేన్ పండ్ల విక్రేత. అతని చిన్న కూతురు అభియా (7 నెలలు) అనారోగ్యంతో ఉండడంతో ఈనెల 8న సిద్ధార్థ పిల్లల దవాఖానలో చేర్పించి, పదో తేదిన డిశ్చార్జి చేశారు. గురువారం ఉదయం దవాఖానకు ఇంజక్షన్ కోసం తీసుకురాగ డాక్టర్, సిబ్బంది చిన్నారికి చికిత్స అ